గజదొంగ చంద్రబాబును సాగనంపండి


రోడ్‌షోలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి


ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న యువత

- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి
- 2, 8, 9, 10 డివిజన్లలో రోడ్ షో విజయవంతం

అనంతపురం కార్పొరేషన్: '2019 ఎన్నికలకు ముందు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఇచ్చిన హామీలను వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో 99 శాతం అమలు చేయడం జరిగింది. ఐదేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అసాధ్యం కాని దానిని సుసాధ్యం చేశారని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. శుక్రవారం నగరంలోని 2, 8, 9, 10 డివిజన్లలో ఎమ్మెల్యే రోడ్ షో నిర్వహించారు. గుత్తి రోడ్డు ఎన్‌టీఆర్ మార్గ్ నుంచి రోడ్ షో ప్రారంభమైంది. ఎమ్మెల్యే రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తూ ప్రత్యేక వాహనంలో ముందుకెళ్లారు. ఎమ్మెల్యేకు ఆ డివిజన్ ప్రాంత ప్రజలు బ్రహ్మరథం పట్టారు. స్థానిక నాయకులు, ప్రజలు ఎమ్మెల్యే అనంతకు గజమాల, పూలమాలతో స్వాగతం పలికారు. జై జగన్..జై అనంత అంటూ ప్రజలు తాము వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకే ఓటు వేస్తామని ఫ్యాన్ గుర్తును చూపుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రోడ్ షో రాణినగర్ వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం సమీపంలో ముగిసింది. అక్కడ ప్రాంతాల్లో ఎమ్మెల్యే మాట్లాడారు. సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా ఇంటి గుమ్మం వద్దకే ప్రభుత్వ సేవలను అందించారన్నారు. మాటనిల బెట్టుకునే నేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకుందామని నగర ప్రజలకు పిలుపునిచ్చారు.

కమ్యూనిస్టు పార్టీలు అభివృద్ధి చేశాయా?

ఈ డివిజన్లలోని పాతూరు రాణినగర్, వినాయక నగర్, భాగ్యనగర్‌లో పేద, సామాన్య మధ్య తరగతి ప్రజలు అత్యధిక శాతం ఉన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్న సమయంలో కమ్యూనిస్టు పార్టీ నాయకులు కౌన్సిలర్లు, కార్పొరేటర్లుగా పని చేశారని తెలిపారు. ఏనాడైనా ఇక్కడ అభివృద్ధికి ఆకాంక్షించారో లేదో ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఆ సమయంలో అంతా టీడీపీ నాయకులకు వత్తాసు పలుకుతూ అభివృద్ధిని పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ధనవంతుల ఇళ్ల ముందు రోడ్లు, కాలువలు ఏవిధంగా ఉన్నాయో అదే తరహాలో పేద, సామాన్య మధ్య తరగతి ప్రజలు నివసించే ప్రాంతాల్లోనూ రోడ్లు వేసేలా తాము చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. అభివృద్ధికి మీరే సాక్ష్యమన్నారు. రూ.800 కోట్లతో రోడ్లు, కాలువలను ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

నేరస్తుడు దగ్గుపాటికి టిక్కెట్..

గత టీడీపీ ప్రభుత్వంలో అలజడి వాతావరణంతో ప్రజలను ఇబ్బందులకు గురి చేశారన్నారు. ఇప్పుడు ఓ హత్య కేసులో నేరస్థుడు దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు టికెట్టు ఇచ్చారంటూ అతని చుట్టూ నేరగాళ్లే ఉంటున్నారని సాక్షాత్తు టీడీపీ నాయకులే చెబుతున్నారన్నారు. ఇప్పటికే అనంతపురంలో దగ్గుపాటి ప్రోత్సాహంతో ఆయన అనుచరులు నియోజకవర్గంలో అలజడి వాతావరణం సృష్టిస్తున్నారన్నారు. ప్రశాంత వాతావరణం కోసం వైఎస్సార్‌సీపీని ఆదరించాలన్నారు.

ముస్లిం మైనార్టీల రిజర్వేషన్‌కు సీఎం జగన్ హామీ

వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నంత వరకు ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అమలు అవుతాయన్నారు. కూటమి అధికారంలోకి రావడానికి కులాలు, మతాలను రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. సాక్షాత్తు మోదీ, అమిత్‌షా, కిషన్ రెడ్డి వంటి వాళ్లు రిజర్వేషన్‌ను రద్దు చేస్తామంటే చంద్రబాబు నోరు మెదపడం లేదన్నారు. అనంతరం నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి, నగరంలో జరిగిన అభివృద్ధి గురించి తెలియజేశారు. వైఎస్సార్ సీపీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్ ఓట్ ఆఫ్ థ్యాంక్స్ చెబుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ మాలగుండ్ల శంకర నారాయణను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, మార్కెట్‌యార్డు చైర్మన్ ఫయాజ్, కార్పొరేటర్లు సుమతి, లక్ష్మి, దేవి, నాగమణి, పార్టీ సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జ్ రిలాక్స్ నాగరాజు, నాయకులు కృష్ణమూర్తి, మునిరత్నం శ్రీనివాసులు, గుజరీ వెంకటేష్, రవి, రామయ్య, బంగి సుదర్శన్, రామ, లక్ష్మణ్, మార్కెట్‌ఖాజా, తిరుపాల్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, అనిల్‌కుమార్ గౌడ్, రఫి, శోభారాణి, భారతి, దేవి, తదితరులు పాల్గొన్నారు.


ప్రజలు, కార్యకర్తల నడుమ సాగుతున్న రోడ్‌షో


ప్రజలకు అభివాదం చేస్తున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టండి

- సీఎం వైఎస్ జగన్ హామీలన్నీ నెరవేర్చారు
- రామగిరి, కనగానపల్లిలో సోలార్‌ప్లాంట్ల ఏర్పాటుతో 7 వేల మందికి ఉపాధి
- ప్రచారంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి, ఎంపీ గోరంట్ల మాధవ్

రామగిరి: ఈ ఎన్నికల్లో మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కట్టాలని హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్, ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని మాదాపురం, నసనకోట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 30 ఏళ్లుగా పరిటాల కుటుంబం మంత్రులు, ఎమ్మెల్యేలుగా కొనసాగుతూ ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దోచుకుని, దాచుకోవడమే పనిగా పెట్టుకొన్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో మాత్రం గ్రామాల్లోకి వచ్చి మేం అధికారంలోకి వస్తే అది చేస్తాం.. ఇది చేస్తాం అంటూ ప్రజలను మభ్యపెడుతూ రెచ్చగొడుతున్నారన్నారు. గత టీడీపీ పాలనలో డ్వాక్రా, రైతుల రుణాలను మాఫీ చేస్తామని చెప్పి.. తీరా అధికారంలోకి రాగానే మోసం చేస్తున్నారని మండిపడ్డారు. అయితే గత ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్‌సీపీ ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను నెరవేర్చిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోనే ఎక్కడాలేనటువంటి వలంటర్ వ్యవస్థను తీసుకొచ్చి ఉదయాన్నే ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. కులం, మతం, ప్రాంతం, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. అధికారంలోకి వచ్చిన తరువాత మూడు సార్లు కృష్ణా జలాలతో పేరూరు డ్యాంను నింపినట్లు తెలిపారు. ఇప్పటికే రామగిరి, కనగానపల్లి మండలాల్లో సోలార్‌ప్లాంట్‌కు రైతులు భూములిచ్చారన్నారు. త్వరలోనే ఈ ప్రాంతాల్లో ప్లాంట్‌ను ఏర్పాటు చేసి 7000 మందికి ఉపాధి కల్పిస్తామని పేర్కొన్నారు. రామగిరి బంగారు గనులు తెరిపించేందుకు సన్నాహాలు పూర్తి అయ్యాయని తెలిపారు. రాష్ట్రంలో మాయమాటలు చెప్పి ప్రజలను మరోసారి మోసగించేందుకు చంద్రబాబు సిద్ధగా ఉన్నారన్నారు. వీరి మాటలను నమ్మితే గతంలో ఎంత ఇబ్బందులు పడ్డామో గుర్తు చేసుకోవాలన్నారు. త్వరలోనే ఆత్మకూరు, కనగానపల్లి, రామగిరి మండలాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేవిదంగా చర్యలు చేపడు తున్నామని, పేరూరు డ్యాం కాలువప నులను త్వరితంగానే పూర్తిచేసి నసన కోట చెరువుకు కూడా నీరందిస్తామని స్పష్టం చేశారు. పిఆర్.కొట్టాల, గ్యాదికుంట రోడ్డు పనులను 30 ఏళ్లుగా పరిటాల కుటుంబం చేయకపోగా, ప్రస్తుతం కాంట్రాక్టర్ రాకుండా వారుపనులు చేయకుండా ఆడుకుంటున్నారన్నారు. అభివృద్ధిని అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఈ ఎన్నికల్లో మరోసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఎంపీ గోరంట్ల మాదవ్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిందన్నారు. రాష్ట్రంలో మరోసారి వైఎస్సార్‌సీపీకి పట్టం కడదామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ మీనుగ నాగరాజు, జెడ్పీటీసీ నాగార్జున, మండల కన్వీనర్ కక్రా హనుమంత రెడ్డి, సర్పంచులు రాజేష్, సిద్ధన్న, చెన్నకేశవ రెడ్డి, నరేంద్ర, ఓబిరెడ్డి, నాయకులు గంగుల సుధీర్ రెడ్డి, నసనకోట ముత్యాలప్ప, నరసింహా రెడ్డి, వెంకటరెడ్డి, దాసరిమోహన్, రామాంజనేయులు, జనార్దన్‌తో, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

రాచానపల్లిలో టీడీపీకి షాక్


పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

రాప్తాడురూరల్: అనంతపురం రూరల్ మండలం రాచానపల్లి పంచాయతీ సిండికేట్ నగర్‌కు చెందిన టీడీపీ కార్యకర్తలు నాగరాజు, కొండ, ఆదినారాయణ, బయన్న, దివాకర్, మద్దిలేటి, కుళ్లాయప్ప, వెంకటేష్, బాబు తదితరులు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వీరంతా పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బండా అంజియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అనంతను గెలిపించుకుందాం


తపోవనంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి

అనంతపురం కార్పొరేషన్: ఈ ఎన్నికల్లో అనంతపురం ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి జరుగుతుంది. ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం తపోవనంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన కరపత్రం, బ్యాలెట్ పేపర్ నమూనాను అందించారు. ఎమ్మెల్యే అభ్యర్థి అనంత, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర్ నారాయణను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో ఏ నారాయణపురంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ప్రత్యేక చొరవతో ఏ నారాయణపురంలో రూ.43 కోట్ల అభివృద్ధి జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రామాంజులరెడ్డి, పురుషోత్తం రెడ్డి, మనోజ్‌కుమార్, పోతులయ్య, లక్ష్మీనారాయణ, రాంభూపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం


మరూరులో పథకాలను వివరిస్తున్న జెడ్పీటీసీ పసుపుల హేమావతి

రాప్తాడు: ఇచ్చిన మాట ప్రకారం అనేక సంక్షేమ పథకాలను అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రంలో మరోసారి ప్రభంజనం సృష్టించడం ఖాయం. రాష్ట్రంలో సంక్షేమ పాలన కొనసాగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ఆశీర్వాదించాలని పసుపుల హేమావతి కోరారు. శుక్రవారం మండలంలోని మరూరు, గొల్లపల్లి, పెనరకుంట గ్రామాల్లో సర్పంచులు ప్రభావతి, హన్మంత్ రెడ్డితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా చిన్నకదిరయ్య స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి ప్రచారం ప్రారంభించారు. నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డికి మరొక్క అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తారన్నారు. గత ఐదేళ్లలో జగనన్న అందించిన సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడి దరికి చేరాయన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలంతా మరోసారి జగనన్నకే పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మరూరు సొసైటీ అధ్యక్షుడు మాచిరెడ్డి కొండా రెడ్డి, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆది, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ నారాయణ స్వామి, మాజీ మండల ఉపాధ్యక్షుడు పసుపుల కదిరప్ప, నాయకులు గోపాల్, పిక్కిలి ముత్యాలప్ప, బాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీకి అండగా నిలవండి

అనంతపురం కల్చరల్: మైనార్టీలకు మేలు చేస్తున్న జగన్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని మేయర్ మహమ్మద్ వసీం అన్నారు. శుక్రవారం స్థానిక సప్తగిరి సర్కిల్ సమీపంలోని ఈద్గా మసీదు ప్రాంతంలో జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొండ్రెడ్డి ప్రకాష్ రెడ్డిలతో కలిసి ప్రచారం చేపట్టారు. ముస్లిం, మైనార్టీలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలవాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంత అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి విజయానికి సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నడూ లేని విధంగా అనేక పదవులను, నామినేటెడ్ పోస్టులను ముస్లింలకు ఇచ్చిన ఘనత వైఎస్సార్‌సీపీకే దక్కుతుందని తెలిపారు. ప్రతి పంచాయతీ, ప్రతి మండలంలో ప్రత్యేకంగా మైనార్టీలకు కో-ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించారన్నారు. ఈ ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఆనాడు దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి ముస్లింలకు రిజర్వేషన్లు ఇచ్చి గౌరవిస్తే దానిని జగన్‌మోహన్ రెడ్డి కొనసాగింపుగా రాజకీయ ప్రాధాన్యత కల్పించారని గుర్తు చేశారు. ఎమ్మెల్యే అనంతతో పాటూ ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మేయర్‌తో పాటు పలువురు మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న మేయర్ వసీం

ప్రకాష్ రెడ్డిని గెలిపించాలి

రాప్తాడు: రాప్తాడు ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిని మరోసారి ఆదరించాలని వైఎస్సార్ సీపీ సీనియర్ మహిళా నాయకురాలు తోపుదుర్తి శైలజా రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నియోజకవర్గ సీనియర్ మహిళా నాయకురాలు గంగుల భానుమతితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం అవినీతి, మోసాలు మాత్రమే ఉండేవన్నారు. టీడీపీ నాయకుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. 2014 ఎన్నికల సమయంలో రైతులు, పొదుపు మహిళల రుణాలను మాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విస్మరించిన విషయం మరచిపోవద్దన్నారు. అలాగే బ్యాంకుల్లో తాకట్టు పెట్టిన బంగారు నగలను ఇంటికి తెప్పిస్తానని మాయమాటలతో ప్రజలను మోసం చేశారని విమర్శించారు. మాయమాటలు చెప్పి ఓటర్లను దండు కోవడమే తప్పా ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం చంద్రబాబు నైజమన్నారు. కార్యక్రమంలో ఎన్నికల విభాగం మండల ఇన్‌చార్జి సత్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ రామాంజనేయులు, మండల కన్వీనర్ శేఖర్, మాజీ వైస్ ఎంపీపీ పరంధమ, మాజీ సర్పంచు సావిత్రి, బీసీ సెల్ నాయకులు పసుపుల ఆది, వైఎస్సార్ సీపీ నాయకులు సాకే చంద్ర, జయన్న, ఎల్ఐసీ వెంకటరాముడు, పూజరి ఓలయ్య, రవికుమార్, నాగరాజు, జయన్న, అభి తదితరులు పాల్గొన్నారు.


రాప్తాడులో ఇంటింటా ప్రచారం చేస్తున్న తోపుదుర్తి శైలజా రెడ్డి

సంక్షేమానికి ఓటు వేయండి

రాప్తాడు: వైఎస్సార్‌సీపీ పాలనలో జగనన్న చేపట్టిన ప్రజా సంక్షేమానికి ఓటు వేద్దామని మాజీ వలంటీర్లు బిల్లె అనిల్, చందన, ఉమా మహేశ్వరి, మమత, శిరీషా, అంజలి, మమత, ఎస్.మహేశ్, బీసీ.మహేశ్, అలీ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎం.బండమీదపల్లి గ్రామంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మంచి చేసిన వారికి ఎల్లప్పుడు ప్రజల గుండెల్లో స్థానం ఉంటుందన్నారు. సీఎం జగన్ ఈ ఐదేళ్ల పరిపాలనలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి అనేక అభివృద్ధి పనులు చేశారన్నారు. జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి వస్తే వలంటీర్ వ్యవస్థ ఉంటుందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే వలంటీర్ వ్యవస్థ రద్దవుతుందని గుర్తు చేశారు. వలంటీర్ వ్యవస్థ ఉంటేనే సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే వస్తాయన్నారు. ఎమ్మెల్యేగా ప్రకాష్ రెడ్డి, ఎంపీగా శాంతమ్మను గెలిపించాలని కోరారు.


ఎం.బండమీదపల్లిలో ఓటు అభ్యర్థిస్తున్న మాజీ వలంటీర్లు

నైటింగేల్ స్ఫూర్తితో సేవలందించాలి

అనంతపురం కార్పొరేషన్: ఫ్లోరెన్స్ నైటింగేల్ స్ఫూర్తితో రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ప్రభుత్వ సర్వజనాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావు స్టాఫ్‌నర్సులకు సూచించారు. శుక్రవారం ప్రపంచ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ సర్వజనాస్పత్రిలో విధులు నిర్వర్తిస్తున్న కొందరు స్టాఫ్‌నర్సులు సర్వజనాస్పత్రికి స్ట్రెచర్లు, వీల్‌చైర్లు, స్టూళ్లను పంపిణీ చేశారు. నర్సింగ్ సూపరింటెండెంట్ రజిని, హెడ్‌నర్సులు మంగమ్మ, రోస్‌కిరణ్ , భానులత, ఎస్ విజయ, నాగమణి, స్టాఫ్‌నర్సులు బి.లత, బి.అరుణబాయి, విజయమ్మ, ఆలంబన జనార్దన్‌లు సర్వజనాస్పత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ కేఎస్ఎస్ వెంకటేశ్వర రావుకు వైద్య సామగ్రి అందజేశారు. సూపరింటెండెంట్ మాట్లాడుతూ.. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లోనూ స్టాఫ్‌నర్సులందించిన సేవలు మరువలేనివన్నారు. నర్సింగ్ సూపరింటెండెంట్ రజిని మాట్లాడుతూ.. స్టాఫ్‌నర్సులు రోగులకు సేవలందించడంతో పాటు తమ వంతు సాయంగా రోగులకు ఉపయోపడేలా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హెడ్‌నర్స్ సైరాభాను, స్టాఫ్‌నర్సు అసోసియేషన్ ఆర్‌బీ పద్మ, నారాయణ స్వామి, శ్రీదేవి, ఆఫీస్ సిబ్బంది కృష్ణ, ఐసీఎన్‌లు శోభ, నీలిమ పాల్గొన్నారు.


స్ట్రెచర్, వీల్‌చైర్ తదితర వైద్య సామగ్రి అందజేసిన స్టాఫ్‌నర్సులు

టీడీపీకి గుడ్‌బై చెప్పిన నాయకులు

ఆత్మకూరు: చంద్రబాబు నాయుడు ఇచ్చిన మోసపూరిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరు. ప్రజలు అభివృద్ధి వైపే అడుగులు వేస్తున్నారని వైఎస్సార్‌సీపీ సీనియర్ నియోకవర్గ నాయకులు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి, తోపదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఆత్మకూరు, బి.యాలేరు, గొరిదిండ్ల తండా గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి తోపుదుర్తి బ్రదర్స్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బి.యాలేరు గ్రామానికి సంభందించి ఎస్సీ కాలనీకి చెందిన చిన్న నరసప్పగారి ఈశ్వరయ్య, చిన్న నరసప్పగారి మధుకు తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా గొరిదిండ్ల తండా గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు శశికుమార్ నాయక్, పురుషోత్తం నాయక్,గొవింద్ నాయక్, శ్రీరామ్ నాయక్, వెంకటేష్ నాయక్, కుళ్లాయి నాయక్, జయరాం నాయక్, వెంకటేష్ నాయక్ పార్టీలోకి చేరారు. ఆత్మకూరు ఎస్సీ కాలనీకి చెందిన ఎగ్గిడి ఓబుళపతి, జూగుల ఈశ్వరయ్య, సర్ధానప్ప, వేణప్ప, ఎగ్గిడి సర్ధానప్ప వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. వీరికి తోపుదుర్తి చందు కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కాయగూరల ముత్యాలన్న, రామాంజి, మల్లన్న, సుధీర్‌రెడ్డి, గంగాధర్ రెడ్డి పాల్గొన్నారు.


ఆత్మకూరుకు చెందిన ఎస్సీ కాలనీవాసులను పార్టీలోకి ఆహ్వానించిన తోపుదుర్తి చంద్రశేఖర్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీలో చేరిక

రాప్తాడు: మండలంలోని మరూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పసుపుల శివ, పసుపుల రవి, కొండపల్లి మురళి టీడీపీని వీడారు. వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి పనులు చూసి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు మాచిరెడ్డి చెన్నారెడ్డి, మాజీ సర్పంచ్ సాకే వెంకటేష్, మెకానిక్ అంజన్ రెడ్డి, హంపాపురం శివయ్య తదితరులు పాల్గొన్నారు.


పార్టీలో చేరిన నాయకులతో తోపుదుర్తి రాజశేఖర్‌రెడ్డి

ఆపరేషన్‌కు ఆర్థికసాయం


ఆర్థికసాయం అందజేస్తున్న తరిమెల రమణారెడ్డి

అనంతపురం కల్చరల్: ఓ వ్యక్తి ఆపరేషన్‌కు ఆర్థికసాయం అందజేసి, అండగా నిలిచారు అమ్మ సంస్థ అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డి. వివరాలు.. నగరానికి చెందిన రంగన్న రిక్షా తొక్కుతూ కుటుంబాన్ని నెట్టుకొచ్చేవాడు. భార్య లక్ష్మమ్మ కర్పూరం ఫ్యాక్టరీలో కూలీ పనులు చేస్తూ భర్త ఇద్దరు పిల్లలకు చేదోడుగా నిలిచింది. విధి వక్రీకరించి ఓ ప్రమాదంలో రంగన్న తీవ్రంగా గాయపడి వెన్నుముక, ఎడమ కాలు బాగా దెబ్బతినడంతో మంచానికి పరిమితమయ్యాడు. ఇద్దరి పిల్లల చదువులు అర్ధాంతరంగా ఆగిపోయే స్థితి ఏర్పడింది. బెంగళూరులో మెరుగైన వైద్యం కోసం వెళితే రూ.3 లక్షలు ఖర్చవుతుందని చెప్పడంతో దాతల కోసం ఎదురు చూశారు. విషయం తెలుసుకున్న అమ్మ సంస్థ అధ్యక్షుడు రమణారెడ్డి రూ.4 లక్షల ఆర్థికసాయం అందజేశారు.

బసవేశ్వరుడి జీవితం ఆదర్శప్రాయం


బసవేశ్వరుడి విగ్రహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్: శతాబ్దాల కిందటే బడుగు బలహీన వర్గాలకు అండగా నిలిచి వారి అభ్యున్నతికి పాటుపడిన బసవేశ్వరుడి జీవితం ఆదర్శప్రాయమని పలువురు వక్తలు అన్నారు. బసవేశ్వరుడి జయత్యుత్సవం శుక్రవారం కన్నుల పండువగా జరిగింది. జిల్లా వీరశైవ సమాజం ఆధ్వర్యంలో స్థానిక కృష్ణకళామందిరం సమీపంలో జగత్ జ్యోతి బసవేశ్వర విగ్రహానికి జిల్లా వీరశైవ సమాజం అధ్యక్షుడు ఎంజీ రాజు నేతృత్వంలో జిల్లా వ్యాప్తంగా తరలి వచ్చిన భక్తబృందాలు, వీరశైవ నాయకులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పాతూరులోని ప్రాచీన బసవన్నకట్టలో నిలువెత్తు నందీశ్వరునికి ప్రత్యేక అలంకార సేవలు, అభిషేకాలు జరిగాయి. తీర్థ ప్రసాద వితరణలో వందలాది మంది భక్తులతో పాటూ కమిటీ సభ్యులు గాలి సతీష్, మల్లికార్జున, సాంబశివ, బసవరాజు, ఉమా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికడదాం

ఆత్మకూరు: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం. బాల్య వివాహాలు చేసినా.. వాటిని ప్రోత్సహించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లావణ్య తెలిపారు. శుక్రవారం ప్రివెన్షన్ చైల్డ్ మ్యారేజ్, అక్షయ తృతీయ సందర్భంగా మండలంలోని పంపనూరు కొండపై ఉన్న మలహోబిలేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే ఐసీడీఎస్ లేదా, పోలీసు సిబ్బందికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పోస్టర్లు ఆవిష్కరించారు.

విస్తృత ప్రచారం


ఐచర్, ఆటోల్లో కొనసాగుతున్న ప్రచారం

అనంతపురం కార్పొరేషన్: ఎన్నికల ప్రచారానికి మరో రోజు మాత్రమే గడువు ఉండడంతో నగరంలో ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాలతో సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జ్ రిలాక్స్ నాగరాజు పర్యవేక్షణలో శుక్రవారం నగరంలో దాదాపుగా 20 ఆటోలతో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి మాలగుండ్ల శంకర నారాయణను గెలిపించాలని ఆటోల ద్వారా మైక్ అనౌన్స్‌మెంట్ ఇప్పించారు. తపోవనంలో మొదలైన ర్యాలీ 1, 2 రోడ్ల నుంచి జేఎన్‌టీయూ వరకు సాగింది. జేఎన్‌టీయూ వద్ద ర్యాలీని పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్ స్వాగతం పలికారు. అనంతరం పాతూరు వరకు ర్యాలీ సాగింది.